# భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారం



2

18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 14 ఏప్రిల్ 2025
పేజీలు 8

# ప్రతి గింజ కొనుగోలు



## అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యం అమ్ముకోవచ్చు
- ధాన్యం కొనుగోలుపై వదంతులను నమ్మవద్దు
- జిల్లాలో ఇప్పటికే రూ.18.81కోట్ల విలువైన 9,223 మెట్రిక్ టన్నుల కొనుగోలు
- 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో ధాన్యం సొమ్ము జమవుతోంది
- జిల్లాలో ఎక్కడా గోనె సంచుల కొరత లేదు
- నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను బ్లాక్ లిస్టులో పెడతాం.
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్

వివరాలు 2లో

## టీటీడీ గోమరణాలపై
# అసత్య ప్రచారం

- కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా భూమన కరుణాకరరెడ్డి వ్యాఖ్యలు
- రాష్ట్రంలో ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం
- ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:** పట్టణం కాకాని నగర్‌లో ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య టీటీడీ గోమరణాలపై భూమన కరుణాకరరెడ్డి చేస్తున్న అసత్య ప్రచారాలపై ఆదివారం ఒక ప్రకటనలో వారి కార్యాలయంలో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీ పై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.' అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ' గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం

మిగతా 2లో...

## మచిలీపట్నం అభివృద్ధికి
# బృహత్తర ప్రణాళికలు



- మహానగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- అభివృద్ధికి సలహాలు, సూచనలు తెలియజేయండి
- పట్టణ పుర ప్రముఖులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన మంత్రి కొల్లు రవీంద్ర

వివరాలు 7లో

# ప్రతి గింజ కొనుగోలు





**అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యం అమ్ముకోవచ్చు**

**ధాన్యం కొనుగోలుపై వదంతులను నమ్మవద్దు**

**జిల్లాలో ఇప్పటికే రూ. 18.81 కోట్ల విలువైన 9,223 మెట్రిక్ టన్నుల కొనుగోలు**

**24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో ధాన్యం సొమ్ము జమవుతోంది**

**జిల్లాలో ఎక్కడా గోనె సంచుల కొరత లేదు**

**నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను బ్లాక్ లిస్టులో పెడతాం.**

**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్**

**ఎన్‌టీఆర్ జిల్లా/నున్న, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ :** రబీ (2024-25) సీజన్‌కు సంబంధించి ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని.. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నదాతలకు భరోసా కల్పించారు. డా. జి.లక్ష్మీశ ఆదివారం విజయవాడ రూరల్ నున్న సమీపంలోని పోలవరం కెనాల్ బండ్ ప్రాంతాన్ని సందర్శించారు. రైతుల ధాన్యం రాశులు, బస్తాలను పరిశీలించి పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్ల సమక్షంలో ధాన్యం తేమ శాతం పరిశీలనతో పాటు ధాన్యాన్ని లారీలకు ఎక్కించి, మిల్లులకు తరలించే ప్రక్రియను పరిశీలించారు. 45 లారీలకు ఇండెంట్ పెట్టడం జరిగిందని.. అదనంగా లారీలను ఏర్పాటుచేసి సోమవారం సాయంత్రంలోగా మొత్తం ధాన్యాన్ని తరలించే ఏర్పాట్లు చేయాలని అప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేశారు. పౌరసరఫరాలు, రెవెన్యూ, వ్యవసాయ తదితర సమన్వయ శాఖల అధికారులతో అప్పటికప్పుడే టెలికాన్ఫరెన్స్ నిర్వహించి రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశాలు జారీచేశారు. రైతులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకు అమ్ముకోవచ్చని సూచించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి వదంతులను నమ్మవద్దన్నారు. బుడమేరు వరదల కారణంగా ఖరీఫ్ పంటకు ఇబ్బంది ఎదురైనా ఇప్పుడు రబీలో మాత్రం చాలా మంచి దిగుబడులు వచ్చాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని.. ఆ ఆనందానికి తగిన ప్రతిఫలం సత్వరం వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 1,66,470 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా.. ఇప్పటివరకు 38,667 మెట్రిక్ టన్నుల ధాన్యం కోతలు జరిగాయని, వాటిని ఎండబెట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పౌర సరఫరాల శాఖ ద్వారా 601 మంది రైతుల నుంచి రూ. 18.81 కోట్ల విలువైన 9,223 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో ధాన్యం సొమ్ము జమవుతోందని, దీంతో రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందిలేకుండా 4,20,000 గోనె సంచులను సిద్ధంగా ఉంచడం జరిగిందని, 143 వాహనాలు, 1,070 మంది హమాలీలు కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

ప్రస్తుతం రోజుకు సగటున 900-1,100 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరుగుతోందని, జిల్లావ్యాప్తంగా 107 రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే) ద్వారా ధాన్యం కొనుగోలుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు ఉన్నాయని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని, అధికారులు క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అవసరమైతే ఉపయోగించడానికి వీలుగా టార్పాలిన్లను కూడా రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ట్యాగ్ చేసిన 17 మిల్లులకు తహశీల్దార్లను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. లోడింగ్ కు అన్లోడింగ్ కు మధ్య సమయం ఎట్టి పరిస్థితుల్లోనూ 10 గంటలకు మించకుండా ఆదేశాలు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. మద్దతు ధరలో ఇష్టం వచ్చినట్లు కోత పెట్టి నిబంధనలు ఉల్లంఘిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తే అలాంటి మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.

**అందుబాటులో జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్**

రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకునేందుకు ఎలాంటి సహాయం కావాలన్నా, ఎలాంటి ఇబ్బంది ఉన్నా సత్వరం తెలియజేసి సమస్యను పరిష్కరించుకునేందుకు వీలుగా జిల్లాస్థాయిలో 77020 03571 నంబరుతో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఏమైనా సందేహాలున్నా నివృత్తి చేసుకునేందుకు నేరుగా ఈ కంట్రోల్ రూమ్ నంబరుకు కాల్ చేసి సహాయం పొందొచ్చని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**Hi అంటే చాలు చకచకా ధాన్యం కొనుగోలు:**

అన్నదాతలు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులూ పడాల్సిన అవసరం లేదని.. 73373 59375 వాట్సాప్ నంబరుకు Hi అని మెసేజ్ పెడితే చాలు చకచకా ధాన్యం కొనుగోలు చేసే సేవలను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందన్నారు. ఏ కేంద్రంలో, ఏ రోజు, ఏ సమయంలో, ఏ రకం ధాన్యం అమ్మదలచుకున్నారో మెసేజ్ ఇస్తే స్లాట్ బుక్ అవుతుందని తెలిపారు. ఏఐ వాయిస్ ఓవర్‌తో రైతులకు దారిచూపుతూ వాట్సాప్‌లో తేలిగ్గా ధాన్యం కొనుగోలు షెడ్యూల్ చేసేందుకు ప్రభుత్వం ఈ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కలెక్టర్ వెంట పౌర సరఫరాల జెడ్ఎం జి.శిరీష, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ ముత్యాల శ్రీనివాస్, వీఏఏ కె.మౌనిక తదితరులు ఉన్నారు.

## టీటీడీ గోమరణాలపై అసత్య ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)



కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ నేడు కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం. గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయి. ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుంది. కరుణాకర రెడ్డి ప్రెస్ మీట్ లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారు. జనన, మరణాల రిజిష్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసికూడా దురుద్దేశపూర్వకంగా రిజిస్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కోవిడ్ సమయంలో స్వామి వారి ప్రసాదాలను కూడా దారిమళ్లించి అపచారాలకు పాల్పడిన చరిత్ర కరుణాకరరెడ్డిది కాదా అని ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు.

# భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారం









**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక 16వ డివిజన్‌లో భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం నిర్వహించారు. పెనూయేలు గాస్పెల్ హాల్ విశ్వాసులు, చిన్నారులు ఈత కొమ్మలతో డివిజనంతా తిరిగారు. ఈ సందర్భంగా సంఘ కాపరి కొడాలి స్తోత్రరాణి మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం క్రీస్తు ప్రభువు సిలువ మీద చూపిన ప్రేమ, క్షమాగుణం ప్రతివారు కలిగివుండి ఇతరులకు ఆ ప్రేమను చూపించాలని అన్నారు. ప్రతి ఏడు మట్టల ఆదివారం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో సంఘ విశ్వాసులతో పాటు చిన్నారులు విరివిగా పాల్గొంటారన్నారు. అనంతరం ప్రార్థనా కూడికలు నిర్వహించారు.

# నగరంలో 23 చిత్ర యూనిట్ సందడి



**విజయవాడ మేజర్ న్యూస్:** నగరంలో 23 చిత్ర యూనిట్ సందడి చేసింది. చిత్రం ప్రమోషన్ లో భాగంగా ఏలూరు రోడ్డు గుణదల లోని రామ్స్ థియేటర్లో 23 చిత్రం ప్రీమియర్ షో ఏర్పాటు చేయడమైనది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో తేజ మాట్లాడుతూ తేజ మాట్లాడుతూ సంచలన విజయం సాధించిన మల్లేశం చిత్ర దర్శకుడు రాజ్ రాచకొండ దర్శకత్వంలో 23 చిత్రంలో తాను హీరోగా నటించినట్లు తెలిపారు. 1990వ దశకంలో చిలకలూరిపేటలో జరిగిన ఒక బస్సు అగ్ని ప్రమాద ఘటనను ఇది వృత్తముగా తీసుకొని దర్శకుడు 23 చిత్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ చిత్రంలోని ప్రతి సన్నివేశం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని తెలియజేశారు. దర్శకుడు చెప్పిన కథ విన్న వెంటనే నచ్చి ఈ చిత్రంలో హీరోగా నటించడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు.. ప్రతి సన్నివేశం నిజ జీవితానికి దగ్గరగా ఉంటుందని, గ్రామీణ నేపథ్యంలో తీసిన సన్నివేశాలు ఆలోచింపచేసే విధంగా ఉంటాయని చెప్పారు. కోర్టులో జరిగే సన్నివేశాలు వాదోపవాదనలు, జడ్జిమెంట్ లాంటి సన్నివేశాలు అందరిని అలరిస్తాయని వివరించారు. అనంతరం చిత్ర దర్శకుడు రాజ్ రాచకొండ మాట్లాడుతూ 23 చిత్రానికి పేరు పెట్టడానికి ప్రధాన కారణం బస్సు ప్రమాద ఘటనలో సుమారు 20 నుంచి 20 ఏళ్లలోపు మధ్య యువకులే మరణించారని అందుకే ఈ చిత్రానికి 23 అనే పేరు పెట్టడం జరిగిందన్నారు. చిలకలూరిపేట సత్తెనపల్లి హైదరాబాద్ ప్రాంతాల్లో చిత్ర నిర్మాణం చేశామని తెలిపారు. ప్రమాద ఘటనలో బాధితులకు న్యాయం జరిగిందా శిక్ష పడిందా అనే సన్నివేశాలను ప్రేక్షకులకు కళ్ళకు కట్టే విధంగా తీసేమని చెప్పారు. సమాజంలో చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుందా అనే టాగ్లైన్‌తో సినిమా నిర్మించామని ఈ చిత్రం ప్రేక్షకులను ఆలోచింపజేసే విధంగా ఉంటుందని తెలియజేశారు.

ప్రస్తుత పరిస్థితుల్లో చట్టం న్యాయం అనేది కొంతమందికే పరిమితమైందని చాలామంది సామాన్యులకు చట్టం సమానంగా అందడం లేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రేక్షకులు ఓటీటీ లకు పరిమితమవుతున్నారని 23 చిత్రంను ప్రతి ప్రేక్షకుడు థియేటర్లోనే వీక్షించాలని ఆయన కోరారు. ఈ మధ్యకాలంలో వచ్చిన కోర్టు అనే చిన్న సినిమా ఎంత ఘనవిజయం సాధించిందో ప్రేక్షకులందరికీ తెలుసని తమ చిత్రంలో కూడా వచ్చే కోర్టు సన్నివేశాలు ప్రేక్షకులకు ఉత్కంఠ కలిగిస్తాయని వివరించారు. త్వరలో థియేటర్లలోకి తమ చిత్రం రానున్నదని చిన్నచిత్రం అని చూడకుండా ప్రేక్షకులు తప్పక వీక్షించి విజయవంతం చేయాలని కోరారు. తదనంతరం హీరోయిన్ తన్మయ మాట్లాడుతూ తెలుగులో తాను 23 అనే చిత్రంతో వెండి తరపు పరిచయం అవుతున్నట్లు తెలిపారు. ఈ చిత్రంలో క్యారెక్టర్ ప్రేక్షకులకు ఎంతగానో నచ్చుతుందని తెలియజేశారు. దర్శకుడు ప్రేమ సన్నివేశాలు కోర్టు సన్నివేశాలు చాలా చక్కగా చిత్రీకరించారని ప్రేక్షకులు ఈ చిత్రాన్ని తప్పక వీక్షించాలని ఆమె కోరారు.



## మారబోతున్న మునేటిపై ఉన్నపెద్ద బ్రిడ్జి రూపు రేఖలు



**నందిగామ, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:** పట్టణ శివారు మధిర రోడ్డు మునేటి బ్రిడ్జి నిర్మాణం చేపట్టి చాలా సంవత్సరాలు అయినా నేటి వరకు ఎవరు దానిపై దృష్టి సాధించలేదు. బ్రిడ్జి పై మట్టి ఉండడం వాహనదారులకు ఇబ్బందికరంగా ఉండేది. అయితే బ్రిడ్జి సుందరీకరణ చేసే యోచన అధికారులకు రావడం త్వరలో అందంగా ముస్తాబు చేసి రంగులు వేయటం లైటింగ్ ఏర్పాటు చేయటం వంటివి త్వరలో జరగబోతున్నాయని సమాచారం ఉన్నది.నేడు బ్రిడ్జి పై వాహనదారులకు ఇబ్బందిగా ఉన్న మట్టి పూడికలు చెత్తాచెదారం తొలగించారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఆదివారం అయినా కమిషనర్ ఈవి రమణబాబు బ్రిడ్జి శుభ్రత పై దృష్టి సారించారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బ్రిడ్జి శుభ్రతపై దృష్టి సారించినందుకు పట్టణ ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బొలెం రామారావుకు జాతీయ బంగారు నంది అవార్డు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ప్రముఖ రంగస్థల కళాకారుడు, విక్రమార్కుడు మూవీ ఫేమ్ బొలెం రామారావుకు ఉగాది, మహనీయుల ప్రత్యేక అవార్డుగా జాతీయ బంగారు నంది అవార్డు 2025 లభించింది. ఉగాది, అంబేద్కర్ జయంతి అవార్డు ప్రత్యేక వేడుకల పేరుతో హైదరాబాద్కు చెందిన జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో రామారావును సన్మానించి బంగారు నందిని అందించారు. ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ విఆర్.శ్రీనివాసరాజు, తెలంగాణ సాంస్కృతికశాఖ చైర్మన్, గద్దర్ కుమార్తె వెన్నెల, ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడురామకృష్ణాగౌడ్, నటుడు దొరైస్వామిల, దైవజ్ఞ శర్మల చేతులమీదుగా రామారావు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు, కళాభిమానులు రామారావుకు అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే యార్లగడ్డ చొరవతో డివైడర్ సమస్య పరిష్కారం





**గన్నవరం (ప్రసాదంపాడు), ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ :** గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ చొరవతో డివైడర్ సమస్య పరిష్కారం అయ్యింది. ప్రసాదంపాడు గ్రామంలోని రవీంద్ర భారతి స్కూల్ దగ్గర ఉన్న డివైడర్ కటింగ్ ను అధికారులు శనివారం ఆకస్మికంగా మూసి వేశారు.

డివైడర్ మూసివేయ టం వల్ల ఈ దారిలో వెళ్లే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుండటంతో టీడీపీ నాయకులు గూడవల్లి నరసింహారావు, బొప్పన హరికృష్ణలు సమస్య ను ఎమ్మెల్యే యార్లగడ్డ దృష్టికి తీసుకువెళ్లి దీన్ని తిరిగి తెరిపించాలని, వాహన చోదకుల ఇబ్బందులను ఎమ్మెల్యే కు వివరించారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన అయన సంబంధిత అధికారులతో మాట్లాడి 24 గంటల్లోపు తిరిగి డివైడర్ కటింగ్‌ను తెరిపించారు. ప్రయాణికుల సమస్యలపై సత్వరమే స్పందించి సమస్య ను పరిష్కరించిన ఎమ్మెల్యే యార్లగడ్డ కు ప్రసాదంపాడు గ్రామ ప్రజలు తరఫున గూడవల్లి నరసింహారావు, బొప్పన హరికృష్ణ తదితరులు కృతజ్ఞతలు తెలియచేసారు.

## నేడు కార్పొరేషన్లలో.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లేదు

**విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్**

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సెలవు దినము అయినందున కార్పొరేషన్, ప్రధాన, జోనల్ కార్యాలయాలలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లేదని విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ ఆదివారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## నేడు మండలి వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవ క్యాలెండర్ ఆవిష్కరణ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభల స్వర్ణోత్సవ సభ ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభల సూత్రధారి స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవ క్యాలెండర్ ఆవిష్కరణ ఈనెల 14వ తేదీ సోమవారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు హైదరాబాద్ రవీంద్ర భారతి సమావేశ మందిరం మొదటి అంతస్తులు లో ఏర్పాటు చేసినట్లు మండలి బుద్ధ ప్రసాద్ కార్యాలయ ప్రతినిధి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భవానీ ప్రసాద్ సభ ప్రారంభకులుగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సభాధ్యక్షులుగా శ్రీ తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి పద్మశ్రీ పురస్కార గ్రహీత ఆచార్య కొలకలూరి వినోద్ విశిష్ట అతిథులుగా డాక్టర్ అక్కినేని నాటక కళ అధ్యక్షులు సర్వేపల్లి కొండలరావు. పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ ఎలా వెంకటేశ్వరరావు ప్రముఖ సినీ నటి రోజా రమణి. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి గౌరీ శంకర్. పూర్వ డిప్యూటీ రిజిస్టర్ గంధం సుబ్బారావు. విచ్చేయను ఉన్నారని కార్యమ్మ్ కార్యక్రమం కిన్నెర ఆర్ట్ థియేటర్స్ అధ్యక్షులు డాక్టర్ ఆర్ ప్రభాకర్ రావు కార్యదర్శి మద్దాలి రఘురాం ల పర్యవేక్షణలో జరుగుతుందని చెప్పారు.

## రేపటినుండి చేపల వేట నిషేధం


**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఈనెల 15వ తేదీ నుండి జూన్ 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపల వేట నిషేధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మత్స్య సంపద అభివృద్ధి కొరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. మరబోట్లు మెకనైజిడ్ మోటార్ బోట్లతో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని స్పష్టం చేసింది. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి రాజశేఖర్ జీవో నెంబర్ 129 ని విడుదల చేశారు.

## 14న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టం (పీజీఆర్ఎస్) రద్దు

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 14న సోమవారం ప్రభుత్వ సెలవు దినం అయినందున సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టరేట్ తో పాటు రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మున్సిపల్, మండల కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేసినందున అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు.

## సీఎస్ఐ చర్చిలో న్యాయవాదులకు ఘనంగా సన్మానం



**నందిగామ, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:** నందిగామ బార్ అసోసియేషన్లో 2025-2026 సంవత్సరమునకు జరిగిన ఎన్నికల లో గెలుపొందిన సి ఎస్ ఐ సంఘ సభ్యులకు చర్చి పాస్టర్ రేవ. కె.జె.ఎస్.చంద్రకుమార్ డీనరీ చైర్మన్ సంఘ పెద్దల ఆధ్వర్యంలో గెలుపొందిన న్యాయవాదులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నందిగామ బార్ ఎలక్షన్లో ప్రెసిడెంట్ గా గెలుపొందిన నంద్రు.బాబు విద్యాసాగర్కి, జాయింట్ సెక్రటరీగా గెలుపొందిన ఉప్పులూరు డేవిడ్ రాజుకి, ఎగ్జిక్యూటివ్ నెంబర్ -1 గా గెలుపొందిన కస్తాల చరణ్‌కి, ఎగ్జిక్యూటివ్ నెంబర్-2 గా గెలుపొందిన దారెల్లి. అరుణ్ కుమార్ కి, సిఎస్ఐ చర్చిలో సన్మానం చేశారు. వీరందరూ కూడా సిఎస్ఐ చర్చి సంఘానికి చెందినవారు అని, వారిని అభినందిం చాలనే ఉద్దేశంతో పాస్టర్ సంఘ సభ్యులు, సంఘ పెద్దలు,, సంఘంలోని న్యాయవాదులు కూడా వీరందరినీ ఘనంగా సత్కరించినారు. ఈ కార్యక్రమంలో బెజవాడ పుల్లయ్య, గుంటి వెంకటరత్నం, దగ్గుపాటి. కమలాకర్, ఉప్పులూరి. జవహర్ బాబు, పాలు ప్రసాద్, కోటా. దేవదాసు, కరిసే. వరప్రసాద్, దగ్గుపాటి, రూప్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.



కొడాలి నాని ఆరోగ్యం కొరకు

## వైసీపీ అభిమానుల పాదయాత్ర



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : మాజీ మంత్రి కొడాలి నాని ఆరోగ్యం తొందరగా కుదుటపడాలని, కోలుకోవాలని కోరుకుంటూ గుడ్లవల్లేరు మండలంలో ఉన్న పార్టీ కార్యకర్తలు, కొడాలి నాని అభిమానులు ఆదివారం ఉదయం ఆరు గంటలకు గుడ్లవల్లేరు మండలంలోని కుచ్చికాయల పూడి గ్రామంలో ఉన్న రామాలయం దగ్గర మొదలుపెట్టి వేమవరం గ్రామంలో కొండలమ్మ తల్లి గుడి వరకు పాదయాత్రగా వెళ్లారు. అనంతరం పది గంటలకు మొక్కు బదులు చెల్లించుకున్నారు. పోస్టల్ పెద్దిరాజులు, భార్య జయమ్మ సారధ్యంలో కౌతరం 1వ వార్డులోని బెత్లెహేం పెంతుకోస్తు చర్చినందు కొడాలి నాని ఆరోగ్యం కోలుకోవాలని ప్రార్థనలు జరిపి, భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో కృష్ణాజిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేసినందుకు అభినందనలు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : ఈ సంవత్సరం జరిగిన ఇంట ర్మీడియట్ పరీక్షల్లో కృష్ణాజిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేసినందుకు విద్యాధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో అభినందించారు. రానున్న సంవత్సరంలో కూడా ఇలాగే మరింత మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కోరారు. శనివారం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు వెలువడగా అందులో జిల్లాలోని ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులు 93%, మొదటి సంవత్సరం విద్యార్థులు 85% ఉత్తీర్ణత సాధించిన విషయం విధితమే.

## లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో పాదచారులకు చల్లటి మజ్జిగ పంపిణీ





మచిలీపట్నం మేజర్ న్యూస్ : వేసవి పురస్కరించుకుని లంకి శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఆదివారం మచిలీపట్నం ఆజాద్ రోడ్డు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం వద్ద పాదచారులకు చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రంలో సుమారు 1000 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ మామిడి మురళీకృష్ణ, న్యాయవాది లంకిశెట్టి సాయి ఫణి సంతోష్ మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి, ఈ. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టలతో క్రైస్తవ చిన్నారుల ర్యాలీలు



పమిడిముక్కల ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ : పమిడి ముక్కల మండల పరిధి లోని వివిధ గ్రామాల్లో ఆదివారం క్రైస్తవ చిన్నారులు మట్టల ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా పూలతో అలంకరించిన మట్టలను చేతబూని పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఏసుప్రభువుని నమ్ముకుని ఉన్నవారికి అన్ని విధాలుగా మేలు జరుగుతుంది అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు.

# టీడీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలి



### గన్నవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు వద్రాణం హరిబాబు నాయుడు

గన్నవరం, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్: కుటుంబ సాధికార సారదుల వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని, కె.ఎస్.ఎస్ ల నియామకాలపై ప్రత్యేక దృష్టి సారించి, పార్టీ రాష్ట్ర నాయకత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చి పర్యవేక్షిస్తుందని గన్నవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు వద్రాణం హరిబాబు నాయుడు అన్నారు. అందువల్ల ప్రతి నాయకుడు ఈ కుటుంబ సాధికార సారధుల నియామకాన్ని సీరియస్‌గా తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు గన్నవరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కుటుంబ సాధికార సారదుల నియామకాల పై ఉంగుటూరు మండల టీడీపీ అధ్యక్షులు ఆరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి అధ్యక్షతన ఆదివారం ఉదయం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు వద్రాణం హరిబాబు నాయుడు మాట్లాడుతూ ఉంగుటూరు మండలంలో కుటుంబ సాధికార సారధుల నియామకాలను త్వరితగతిన పూర్తిచేయాలని నాయకులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి 60 ఓట్లకు ఇద్దరు కుటుంబ సాధికార సారధులను నియమించాలని తెలిపారు. రాష్ట్ర కమిటీ, పార్లమెంట్ కమిటీ, నియోజకవర్గ కమిటీ, గ్రామ కమిటీ, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు ప్రతి ఒక్కరు పార్టీలో కె.ఎస్.ఎస్ లుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. కుటుంబ సాధికార సారధులుగ నియమించబడే వారికి తప్పనిసరిగా పార్టీ సభ్యత్వం ఉండాలని తెలిపారు. ఈనెల 15వ తేదీ లోపు కె.ఎస్.ఎస్ నియామకాలు పూర్తి చేసి, 20వ తేదీలోపు నూతన గ్రామ కమిటీల నియామకాలు పూర్తి చేయాలని నాయకులకు విజ్ఞప్తి చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్ (సూర్యం) మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు ప్రతి 60 ఓట్లకు ఒక పురుషుడు, ఒక మహిళ కుటుంబ సాధికార సారధులుగా ఉండాలని, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నారా లోకేష్ ఈ విధానంపై చాలా నిశితంగా పరిశీలిస్తున్నారని, అందువల్ల ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేసి కమిటీల నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ విధానంలో ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే పార్టీ కార్యాలయాన్ని సంప్రదించవలసిందిగా ఆయన కోరారు. ఉంగుటూరు మండల టీడీపీ అధ్యక్షులు ఆరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) బలోపేతం చేసేందుకు కమిటీల నిర్మాణం అత్యవసరమని అన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో కుటుంబ సాధికార సారధుల పాత్ర కీలకంగా ఉండబోతుందని వివరించారు. ఏప్రిల్ 15వ తేదీ లోపు కుటుంబ సాధికార సారధుల నియామకం పూర్తి చేయాలని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు, కొండేటి కొండలరావు, మాజీ జెడ్పిటిసి సుంకర విజయలక్ష్మి, గోగినేని విష్ణువర్ధన్ రావు, రవి, బెజవాడ నాగేశ్వరరావు, బాజీ, జల్లెడ శ్రీమన్నారాయణ, కుందేటి చంద్రశేఖర్, ఉంగుటూరు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారం



చల్లపల్లి, మేజర్ న్యూస్ : మట్టల ఆదివారం ను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈత మట్టలకు పూలు అలంకరించి వాటిని చేతబట్టుకుని హోసన్నా హోసన్నా అంటూ క్యారల్స్ పాడుతూ గ్రామాల్లో ప్రదర్శన చేశారు. సిలువ వేయబడతానని తెలుసుకుని కూడా యేసు జెరూసలేం నగరంలోకి ప్రవేశించిన రోజును పవిత్ర ఆదివారంగా, యేసు విజయోత్సవ ప్రవేశంగా క్రైస్తవులు భావిస్తారు. చల్లపల్లితోపాటు లక్ష్మీపురం తదితర గ్రామాల్లో చిన్నారులు, యువత, విశ్వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ సత్తెమ్మ అమ్మవారి జాతర ముగింపు సందర్భంగా పూర్ణాహుతి





నందిగామ, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్: మండలంలోని అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయ ఈవో గెల్లి హరి గోపీనాథ్ బాబు ఉత్సవ కమిటీ చైర్మన్ మంచాల మాధవరావు కమిటీ సభ్యుల పర్యవేక్షణలో అర్చక స్వాములు నందిగామ సుబ్బారావు శాస్త్రి కోటేశ్వర శాస్త్రి టీటీడీ వేద పండితులు దుర్భాగుల రఘునాథ శర్మ అవధాని ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు విశేష పుష్పార్చనలు కుంకుమార్చనలు ఖడ్గమాల మూలమంత్ర హోమాధికృతులు పూర్ణాహుతి పూజలు వేదోక్తంగా జరిగాయి మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్ శిరీష దంపతులు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, సమన్వయకర్త రమాదేవి అమ్మవారిని దర్శించుకుని పూర్ణాహుతి పూజల్లో పాల్గొన్నారు, ఆలయ ఈవో హరి గోపీనాథ్ బాబు ఉత్సవ కమిటీ సభ్యులు వారికి అమ్మవారి శాసనసభ ప్రసాదాలు అందజేశారు అనంతరం, పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది, ఉత్సవాలకు సహాయ సహకారాలు అందించిన భక్తులకు ఆలయ ఈవో హరి గోపీనాథ్ బాబు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.







# మతసామరస్యానికి కృషి చేద్దాం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రొఫెషనల్ హెడ్ వల్లూరు భార్గవ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడలో సొసైటీ ఫర్ కమ్యూనల్ హార్మోని ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్ ఆధ్వర్యంలో సమైక్యతా శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు, ఏఐసీసీ మైనార్టీ విభాగం చైర్మన్, ప్రముఖ సాహిత్య వేత్త జనాబ్ ఇమ్రాన్ ప్రతాప్ ఘడి, విశిష్ట అతిథిగా ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రొఫెషనల్ హెడ్ వల్లూరు భార్గవ్ అతిధులకు ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్యమైన భారత దేశంలో కొంతమంది మతోన్మాదుల వల్ల దేశంలో ఇచ్చిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న లౌకికవాదులు, మతసామరస్యం పాటించేవారు సమైక్యతా శంఖారావం కార్యక్రమానికి పూర్తి మద్దతు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో కొన్ని మతతత్వ సంఘాలు కూడా మతతత్వాన్ని ప్రేరేపించి ప్రజల్ని రెచ్చగొట్టడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా మాజీ మంత్రి వడ్డే శోభనాదేశ్వర్ రావు, సొసైటీ ఫర్ కమ్యూనల్ హార్మోని ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్ వైస్ ప్రెసిడెంట్ విజయ రావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, గౌరవ అతిథులుగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఆనంద్ వర్ధన్, పౌర హక్కుల సంఘం నేత హర గోపాల్, ఉత్తరప్రదేశ్ కు చెందిన మాజీమంత్రి మెయిద్ అహ్మద్ హాజరయ్యారు.



## స్వర్గీయ బిందెశ్వర్ ప్రసాద్ మండల్‌కి నివాళులు అర్పించిన బీసీ నాయకులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వర్గీయ బిందెశ్వర్ ప్రసాద్ మండల్ 43వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ఈడేపల్లి కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో ఆ సంఘ నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శేకు బోయిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బీసీల ఆరాధ్య దైవం, బీహార్ ఏడవ ముఖ్యమంత్రి, సంఘసంస్కర్త, పార్లమెంట్ సభ్యునిగా స్వర్గీయ బిందెశ్వర్ ప్రసాద్ మండల్ సేవలు మరువలేనివన్నారు. సంపన్న కుటుంబంలో జన్మించినప్పటికీ బీపీ మండల్ భారతదేశం మొత్తం పర్యటించి వెనుకబడిన తరగతుల వారి కష్టాలను గుర్తించారని సుబ్రమణ్యం తెలియజేశారు. ఈరోజు ఓ.బి.సి కోటాలో విద్య, ఉద్యోగాలలో 27% రిజర్వేషన్‌ను బీసీలు పొందడం మండల్ పుణ్యమే అన్నారు. కాబట్టి బిందెశ్వర్ ప్రసాద్ పోరాటాన్ని ఆశయంగా తీసుకొని బీ.సీలందరూ కలిసికట్టుగా పోరాడి హక్కులను సాధించుకోవాలని సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోగి శివ, బోగిరెడ్డి సుభాని, జన్ను గోవిందు, పెద్దిబోయిన సాంబ, చేబోయిన కోటేశ్వరరావు, ఎం. పవన్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్టుగా జాతీయ అవార్డ్ అందుకున్న విజయ్ గోగులమూడి



**గన్నవరం, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం చిన్న ఆవుటపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాయామ ఉపాధ్యాలుయు, అంతర్జాతీయ క్రీడాకారుడు, సీనియర్ జర్నలిస్ట్ గోగులమూడి విజయ్ కుమార్ ఉత్తమ క్రీడా జర్నలిస్ట్ గా రెండు తెలుగు రాష్ట్రాలనుండి జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కాలక్షేత్రంలో నిర్వహించిన ఉత్తమ జర్నలిస్ట్ ల ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కరక్రమం కనుల విందుగా కొనసాగింది. క్రీడల పట్ల ప్రజలకు అవగాహనను పెంచుతూ, క్రీడలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందిస్తూ క్రీడలను మరింత ఆసక్తికరంగా ను వినోదంగా కథనాలు రాస్తూ క్రీడాకారులను ఉత్తేజ పరుస్తున్నందుకు గాను క్రీడా విభాగంలో ఉత్తమ క్రీడా జర్నలిస్ట్ గా జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా 48వ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ ముఖ్య అతిధిగా విచేశారు. భవిష్యత్తులో జర్నలిజం లో ఇంకా అత్యుత్తమ జర్నలిస్టుగా ఎదిగి మరెన్నో జాతీయ అవార్డులను సొంతం చేసుకోవాలని ఆకాంక్షిస్తూ విజయ్ కుమార్ కి జాతీయ పురస్కారం, 5వేల రూపాయల నగదు ను, ప్రశంస పత్రాన్ని అందజేశారు.



## అంబేద్కర్ జయంతోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

**విజయవాడ మేజర్ న్యూస్ :** బీజేపీ స్టేట్ ఎస్సీ మోర్చా ప్రెసిడెంట్ గుడిసే దేవానంద్ ఆదేశాల మేరకు మండల ప్రెసిడెంట్ లావిన్ బాబు ఆధ్వర్యంలో జరిగింది. 56వ డివిజన్ పాత రాజరాజేశ్వరి పేట ర్యాంపు వద్ద వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి శుభ్రపరిచి సోమవారం వారికి జయంతి కార్యక్రమాలు చేయుటకు దీపోత్సవం చేసి ఎక్కడున్నా ఎస్సీ మోర్చావారికి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి రేపు జరగబోయే అంబేద్కర్ జయంతోత్సవాలకు ఘనంగా చేయాలని అని తెలియజేసి దిశానిర్దేశం చేశారు. ఈ దేశాన్ని చేసిన భాగంగా పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొనాలని తెలియజేస్తూ మండల ప్రెసిడెంట్ లెవెన్ బాబు, మాగులూరి జిల్లా సెక్రెటరీ నున్న కృష్ణ, ఎస్సీ మోర్చా మహిళా నాయకురాలు నాగలక్ష్మి విగ్రహ కమిటీ చైర్మన్ జ్యోతుల విజయ్ పాల్గొని అంబేద్కర్ కి నివాళులు అర్పించడం జరిగింది.

### తరగతులు తరలించవద్దంటూ..

## కౌతరంలో తల్లిదండ్రుల ఆందోళన



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం కౌతరం గ్రామం, పెద్ద దళితవాడ ప్రాంతంలోని సోషల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలలో 3,4,5 తరగతులను దూర ప్రాంతాలకు తరలించొద్దంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల దగ్గర ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్సీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోటప్రోలు నాగు, వెంకటేశ్వర నాయక్, ఈడే శ్రీనివాసరావు, ప్రసన్న, రుక్మిణి, కృపా రాణి, జ్యోతి ప్రియ, కృష్ణవేణి, నాగిని, రత్న కుమారి, అరుణ, కొప్పుల రత్నకుమారి, కృపాంజలి, వెంకటేశ్వరమ్మ, సరస్వతి, వాసంతి, వెంకటేశ్వరరావు, చిన్న కొండ, సదర్ల ప్రసాద్, వీరబాబు, రామారావు, భార్గవి, పద్మశ్రీ, అరుణ్ కుమార్, లలిత కుమారి, సౌజన్, విజయ కుమారి, లక్ష్మీ, రేఖ, ఎస్తేరు, ప్రభావతి, రాంబాబు, సువార్త, తదితర గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## అబ్బురపరచిన చిన్నారుల నృత్య ప్రదర్శన

### రాములోరి దీవెనలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉంటాయి

### కోదండ రామాలయం కమిటీ సభ్యులు



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా 8వ రోజు చిన్నారులతో భరత నాట్య ప్రదర్శనను స్థానిక కోదండ రామాలయం వద్ద ఏర్పాటు చేశారు. చిన్నారుల నృత్య ప్రదర్శనకు వీక్షకులకు అబ్బురపరిచింది. వారంతా చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ అధ్యక్షురాలు రాయరంగమ్మ, కమిటీ సభ్యులు బాలయ్య, కొప్పోలు శ్రీనివాసచౌదరి, కొమిరి శ్రీను, పగడాల వెంకటేశ్వరరెడ్డి, పల్లా సాగర్, కల్యాణ్ కిషోర్ నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు ప్రోత్సహకంగా మెమెంటోలు అందించారు.

# ఘంటసాలలో ఘనంగా మట్టల ఆదివార కార్యక్రమం

### భారీగా మట్టలు పట్టుకుని రహదారుల వెంబడి నడిచిన చిన్నారులు, పెద్దలు





**ఘంటసాల, మేజర్ న్యూస్:** పర్ణశాల ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో ఘంటసాల గ్రామంలో మట్టల ఆదివార కార్యక్రమాన్ని క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బేతేలు ప్రార్థనా మందిరం నుంచి ప్రారంభించారు. ఫాస్టర్ పి.ఎన్.రాజు ప్రత్యేక ప్రార్థనలు చేయగా, చిన్నారులు, పెద్దలు ఈత మట్టలు పట్టుకుని ప్రభువును స్తుతిస్తుండగా, మహిళలు రహదారి వెంట చీరలు పరిచారు. ఆరాధన గీతాలతో ప్రభువును మహిమ పరిచే విధంగా ముందకు సాగారు. కరపత్రాలను పంపిణీ చేసి క్రీస్తు జననం, మరణం, పునరుత్థానం యొక్క ప్రాముఖ్యతను విశ్వాసులు ప్రజలకు వివరించారు. రాజులకు రాజు - ప్రభువులకు ప్రభువు, మరణమును గెలిచిన - ప్రభువైన యేసు క్రీస్తు మేఘారూడుడై వచ్చుచున్నాడని ప్రజలకు క్రీస్తును గురించి తెలియజేసేలా బ్యానర్లను ప్రదర్శించారు. ప్రధాన రహదారుల మీదుగా సాగిన ర్యాలీ పర్ణశాల ప్రార్థనా మందిరం వరకు కొనసాగింది. చివరిగా ఫాస్టర్ కోలా దానియేలు, పరంజ్యోతి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కోలా కృపావరం, సంఘ విశ్వాసులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు. మాని కొమ్మల ఆదివారం సందర్భంగా రాఫా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ వద్ద ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.

# అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి








**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వేసవికాలంలో చిన్న చిన్న పొరపాట్ల వలన అకస్మాత్తుగా జరిగే అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలో ని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని స్టేషన్ ఫైర్ అధికారి పి ఎస్ టివి ప్రసాద్ అన్నారు.నేటి నుండి జరిగే అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఫైర్ అధికారి ఆదివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ,ఇంట్లో అగ్ని ప్రమాదాలు జరగ కుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఇంట్లో వస్తువులను సక్రమంగా ఉంచాలని ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చిన్నపిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు టపాకాయలు ఇతర మండే పదార్థాలు ఏవి అందుబాటులో ఉంచొద్దన్నారు. ఐ ఎస్ ఐ ఎలక్ట్రికల్ వైరింగ్ పనికిరాలనే వినియోగించాలని పాడైన వైర్లను వాడకుండా ఉండాలని ఇంటిలో విద్యుత్ మీ ఓవర్ లోడ్ పడకుండా చూసుకోవాలని మంచాలపై పడుకుని పొగ త్రాగరాదని ఇంటి నుండి బయటకు వెళ్లే సమయంలో ఎలక్ట్రికల్ మెయిన్ ఆఫ్ చేసి వెళ్ళాలని అన్నారు ప్రమాదపు శాస్తూ అగ్నిప్రమాదం జరిగితే ఆర్పడానికి అన్నివేళలా ఇంటిలో నీటిని నిల్వ చేసుకోవాలన్నారు. చిన్నపిల్లలను అజాగ్రత్తగా వంట గదులలో వదలకూడదని చెడిపోయిన గ్యాస్ ట్యూబును ఐఎస్ఐ మార్కు గల కొత్త తూపుతో వెంటనే మార్చుకోవాలన్నారు. ఎల్పిజి వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్. గ్యాస్ లీక్ అవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే

### నేటి నుండి అగ్నిమాపక వారోత్సవాలు

రెగ్యులేటర్ వ్యాల్యూ ఆఫ్ చేసే టైములో ఎలక్ట్రికల్ స్విచ్ లు ఆన్ చేయటం కానీ ఆఫ్ చేయటం కానీ చేయకూడదు అన్నారు. వంట చేసినప్పుడు వంట చేయునప్పుడు సరి అయిన నూలు వస్త్రములు ధరించాలన్నారు. అగ్ని నిరోధక స్వభావం కలిగిన వస్తువులతోనే పందిరులు నిర్మించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిగా వెండిన గడ్డిని మాత్రమే వాములుగా వేసుకోవాలని గడ్డి వాముల నుండి నివాస గృహాలకు తప్పనిసరిగా 60 అడుగుల దూరాన్ని పాటించాలన్నారు, 2024.25 సంవత్సరానికి గాను ఆజ్ఞ మాపగా కేంద్ర పరిధిలో 78 అగ్ని ప్రమాదాలు జరగగా 94 లక్షల 77 వేల రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని ఈ ప్రమాదాలలో 231. 53.000 సేవ్ చేయడం జరిగిందని కావున అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## శంకరపాడు గ్రామానికి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించిన డాక్టర్ చుండూరు మాణిక్యరావు



**నందివాడ,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శంకరపాడు గ్రామానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ పుట్టినరోజు సందర్భంగా పోలుకొండ గ్రామానికి చెందిన డాక్టర్ చుండూరు మాణిక్యారావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని శంకరపాడు గ్రామస్తులు,అంబేద్కర్ యూత్ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఆయన గతంలో పోలుకొండ గ్రామ సచివాలయానికి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో శంకరపాడు గ్రామస్తులు అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మృతిచెందిన వైద్యుని కుటుంబానికి అసోసియేషన్ బాసట రూ.15 లక్షల చెక్కును అందించిన ఐడీఏ నేతలు




**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సభ్యుడైన తోటి వైద్యుడు మృతిచెందటంతో ఆ కుటుంబానికి అసోసియేషన్ నేతలు సాయమందించారు. చల్లపల్లి డాక్టర్ భగత్ సింగ్ దంత వైద్యశాలలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కృష్ణాబ్రాంచ్ కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. చీరాలకు చెందిన డాక్టర్ సాల్మన్ రాజు ఇటీవల మృతిచెందగా, ఏడీఏ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా కుటుంబానికి అసోసియేషన్ అండగా నిలిచింది. వైద్యుని సతీమణి అమృత హవీలకు రూ.15 లక్షల చెక్కును ఐడీఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అజయ్బనర్జీ చేతులమీదుగా అందచేశారు. అనంతరం నిరంతర దంత వైద్య నైపుణ్యతను పెంపొందించుకునే కార్యక్రమంలో భాగంగా సీడీఈ చైర్మర్ డాక్టర్ తనూజ ఆధ్వర్యంలో కృత్రిమ దంతాల అమరికలో ఉపయోగించే ఇంప్లాంట్స్ ప్లేస్మెంట్లో సీబీసీటీ ప్రాముఖ్యత గురించి డాక్టర్ గార్లపాటి నితీష్ దంత వైద్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా బ్రాంచ్ అధ్యక్షురాలు డాక్టర్ ఉషాకాంతి, కార్యదర్శి డాక్టర్ జి. థియఫిలస్, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ రావి శ్రీనివాసరావు, కేజీహెచ్ సూపర్నెంట్ డాక్టర్ బిఎస్. శ్రీనివాస్, దంత వైద్యప్రముకులు డాక్టర్ ఎస్.వేణు, డాక్టర్ రవిచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి జాతరకు రెండవ రోజు పోటెత్తిన భక్తులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో కొలువై ఉన్న గ్రామ దేవత శ్రీ లంకమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. దివిసీమ కు కొంగు బంగారమై కోరిన కోరికలు తీర్చే కల్ప వల్లిగా వీరాజులుతున్న గ్రామ దేవత లంకమ్మ అమ్మవారి వార్షిక జాతరను పురస్కరించుకొని రెండవ రోజు అయినా ఆదివారం భక్తులు పోటెత్తారు వార్షిక జాతర శనివారం రావడంతో కోళ్ళు, మేకపోతులు మొక్కుబడుల చెల్లించుకునేందుకు భక్తులు ఆసక్తి చూపకపోవడంతో రెండవ రోజైన ఆదివారం కుటుంబ సభ్యులు అంతా కలిసి అమ్మవారికి నైవేద్యాలు ఘటం బిందెల మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ప్రత్యేక ఏర్పాట్లను చేసి త్రాగునీటి సౌకర్యం కల్పించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి కోర్టు సెంటర్ లోని ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద భక్తులకు చల్లటి మంచినీరు అందజేశారు. జాతరలో ఏ విధమైన అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి టి శ్రీవిద్య ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయగా భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ సిబ్బంది స్వయంగా పర్యవేక్షించారు.



## కొత్తపేటలో ప్రత్యేక కార్యక్రమాల కరపత్రాల ఆవిష్కరణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ కృష్ణాజిల్లా శాఖఆధ్వర్యంలో ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అవనిగడ్డ మండల ధర్మచార్యులు అన్నపరెడ్డి కృష్ణ ఆదివారం విలేకరులకు తెలిపారు. అవనిగడ్డ శివారు కొత్తపేట కోదండరామాలయములో జరిగే కార్యక్రమాలలో భాగంగా 15వ తేదీ మంగళవారం సాయంత్రం మహాభారత ఉపన్యాసం సింహాద్రి పద్మ చెబుతారు అని అనంతరము స్థానిక భక్త బృందంచే భజన కార్యక్రమం జరుగుతుంది అన్నారు అదేవిధంగా 16వ తేదీ బుధవారంసాయంత్రం మహాభారత ఉపన్యాసం భజన కార్యక్రమం 17వ తేదీ గురువారం సాయంత్రం భగవద్గీత ఉపన్యాసం భజన కార్యక్రమాలు జరుగుతాయి అని 18 తారీకు శుక్రవారంఉదయం 9గం సుహాసినిలచే సామూహిక కుమార్చన కార్యక్రమాలు జరుగుతాయని ఈ కార్యక్రమానికి కావలసిన పూజా సామాగ్రి లక్ష్మీ దేవి రూపు కంకనములు పసుపు కుంకుమ తిరుమల తిరుపతి దేవస్థానం వారే అందజేస్తారు అని ధర్మాచార్యులు తెలిపారు ప్రతిరోజు సీతారాములవారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి విశేషంగా అలంకరిస్తారు అన్నారు. కావున భక్తులు నాలుగు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కృష్ణ కోరారు ఈ సందర్భంగా కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అవనిగడ్డ మండల ధర్మాచార్యులు అన్నపరెడ్డి కృష్ణ మోపిదేవి మండల ధర్మాచార్యులు గరికిపాటి వీరాంజనేయులు విశ్వహిందూ పరిషత్ ప్రాంత సమరసత సహప్రముఖ్ లింగం బసవ శంకర్రావు ఆలయకమిటీ యలవర్తి వెంకటరత్నరావు, యలవర్తి వెంకటేశ్వరరావు గరికిపాటి హరిప్రసాద్ తోపాటుపలువురు భక్తులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం అభివృద్ధికి బృహత్తర ప్రణాళికలు








### మహానగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### అభివృద్ధికి సలహాలు, సూచనలు తెలియజేయండి

### పట్టణ పుర ప్రముఖులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నంను మహానగరంగా తీర్చిదిద్దేందుకు బృహత్తర ప్రణాళికలు రూపొందించామని, ఈ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జడ్పీ కన్వెన్షన్ హాల్లో మంత్రి బంగారు బందరు సాకారం కోసం పుర ప్రముఖులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి, బందరు అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొని పట్టణ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించగా, వ్యాపారవేత్తలు, న్యాయ, వైద్య తదితర రంగాలకు చెందిన ప్రముఖులు నగర అభివృద్ధికి తమ విలువైన సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన మచిలీపట్నం కాలక్రమేణ నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రస్తుత జనాభా పెరుగుదలకు అనుగుణంగా సమాంతర నగర అభివృద్ధి జరగాలనే లక్ష్యంతో విజన్, మిషన్ కలిగిన బృహత్తర ప్రణాళికలతో ముందుకెళ్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యంతో విద్య, వైద్య, ఉపాధి రంగాలను అభివృద్ధి చేసి బందరుకు సరికొత్త రూపం ఇవ్వనున్నామన్నారు. బందరు అభివృద్ధిని ఆకాంక్షించేవారు తమ విలువైన సలహాలు, సూచనలు తెలియజేసి నగర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. జిల్లా పరిధిలోని ముడా ఏరియాని సిఆర్డిఏ రాజధాని పరిధిలోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికలు చేశామని, త్వరలో ముఖ్యమంత్రితో చర్చించి కార్యరూపంలోకి తెస్తామన్నారు. గిలకలదిండి కరగ్రహారం గ్రామాల మధ్య ప్రాంతంలో 300 ఎకరాలలో సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల పార్కు నిర్మాణం, ఆక్వా సంబంధిత పరిశ్రమలు, అనుకరణ ఆభరణాలు తయారీ, కలంకారి, పడవల తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. డిసెంబర్ 2026 నాటికి బందరు పోర్టు మొదటి దశ నిర్మాణం పూర్తి కానున్నదని, త్వరలో పోర్టు రవాణా కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు. పోర్టు ఆధార పరిశ్రమలు ఏర్పాటు ద్వారా యువతకు మెండుగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మచిలీపట్నం రేపల్లె మధ్య రైల్వే లైన్ ఏర్పాటుకు డిపిఆర్ సిద్ధం చేస్తున్నామని, దీనికి బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు. జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా మంగినపూడి బీచ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. సురక్షితమైన బీచ్ గా రూపొందించేందుకు సముద్రం వెంబడి రక్షణ గోడ నిర్మించనున్నామన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్వహించిన విధంగా వచ్చే మే నెలలో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని క్రీడాకారులందరికీ ఉపయోగపడే విధంగా అథ్లెటిక్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్, ఇతర క్రీడల కోర్టుల నిర్మాణానికి నగరంలోని గోసంఘం సమీపంలో సుమారు రూ.50 కోట్ల వ్యయంతో మల్టీ పర్పస్ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళనకు చర్యలు చేపట్టామని, దీనిలో భాగంగా రహదారులకిరువైపులా ఆక్రమణలు తొలగించామని, చేస్తున్న ఈ పనిని అన్ని వర్గాల ప్రజలు సైతం హర్షిస్తున్నారన్నారు. అదేవిధంగా రహదారులపై పశువుల సంచారంతో ప్రమాదాలకు ముప్పుగా మారిందని, దీనిని అధిగమించేందుకు మంగినపూడి బీచ్ ప్రాంతంలో 10 ఎకరాలు కేటాయించి, పట్టించుకోని పశువులను అక్కడకు తరలించడం జరుగుతుందన్నారు. జాతీయ కళాశాల సమీపంలోని డంపింగ్ యార్డ్ వద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపుకు ఇప్పటికే చర్యలు చేపట్టామన్నారు. రోజుకు సరాసరి 90 టన్నులకు పైగా వస్తున్న చెత్తను ఇకనుంచి ఏరోజుకారోజు తరలించే విధంగా ప్రణాళికలు రూపొందించమన్నారు. పారిశుధ్య నిర్వహణపై జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిత్యం పర్యవేక్షిస్తున్నారని ఈ విషయంలో ఆయన్ను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కోసం ఎన్నో పోరాటాలు చేశామని, బందరు పోర్టు నిర్మాణం, 216 జాతీయ రహదారి ఏర్పాటుకు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్నామన్నారు. బందరు పోర్టు ఏర్పాటుతో యువతకు లక్షలాది ఉపాధి అవకాశాలు వస్తాయని, ఈ నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. గతంలో ప్రయాణం చేసే వారికి మచిలీపట్నం చివరి ప్రాంతంగా ఉండేదని, కానీ ప్రస్తుతం మచిలీపట్నం మీదుగా ఇతర ప్రాంతాలకు ప్రయాణించే విధంగా నగరం అభివృద్ధి చెందిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నగర అభివృద్ధికి మంత్రి కొల్లు రవీంద్ర ఎంతో తపిస్తున్నారని, అందుకు అవసరమైన భూములు ఇచ్చేందుకు సహకారం అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ మచిలీపట్నం పోర్టు, ఫిషింగ్ హార్బర్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని, అవి పూర్తయిన అనంతరం సంబంధిత పారిశ్రామిక పరిశ్రమలు ఏర్పాటు ఎంతో అవసరం అన్నారు. దీనికి ఏపీఐఐసీ, ఎమ్ఎస్ఎమ్ఈ తోడ్పాటుతో పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు చేస్తున్నామన్నారు. చెత్త లేని నగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) చైర్మన్ మాట్లాడుతూ మచిలీపట్నం అభివృద్ధికి ప్రజల మద్దతు కావాలని కోరుతూ, ఎల్లప్పుడూ సానుకూల ఆలోచన చేసే మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ బాలాజీ ఉన్నారని కచ్చితంగా అభివృద్ధి జరుగుతుందని ఆకాంక్షించారు. నగరంలో ప్రధానంగా నీటి సమస్య ఉందని 50 ఎకరాల్లో స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రూ.150 కోట్ల వ్యయంతో గిడ్డంగి (వేర్ హౌసింగ్) నిర్మాణం చేపట్టనున్నామని, ఇందులో రోబో టెక్నాలజీతో కార్యకలాపాలు కొనసాగుతాయని తెలిపారు. మాజీ ఉప సభాపతి బూరగడ్డ వేదవ్యాస్, జనసేన నాయకులు బండి రామకృష్ణ తదితరులు బందరు అభివృద్ధి ఆకాంక్షపై ప్రసంగించి తమ అభిప్రాయాలను తెలియజేశారు. భవిష్యత్తులో బందరు ఏ విధంగా రూపుదిద్దుకోనున్నదో తెలియజేసే విధంగా గ్రాఫిక్స్ దృశ్యాలను, అదేవిధంగా బందరు పోర్టు నిర్మాణ పురోగతి వివరాల దృశ్యాలను ప్రదర్శించారు. ఈ సమావేశంలో బందరు ఆర్డీవో కే స్వాతి, కూటమి నాయకులు బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, స్థానిక నాయకులు మచిలీపట్నం పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అవనిగడ్డ కోడూరు ప్రధాన రహదారి సాధించటం కూటమి విజయం



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు అవనిగడ్డ ప్రధాన రహదారి సాధించటంలో కూటమి ప్రభుత్వం శ్రద్ధలతో పని చేసిందని రహదారి పని ప్రారంభించడంలో స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్చార్జి మంత్రి సహకారం అమోఘమైనదని, అలాగే ఈ రోడ్డు పరిస్థితిని పార్టీ అధిష్టానానికి, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి ఈ రహదారి పూర్తి అవటంలో కీలక పాత్ర పోషించిన అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావుకి ముందుగా కోడూరు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ రహదారి కొరకు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశామని అలాంటి ప్రమాదమైన రహదారిపై కొంతమంది ప్రమాదవశాత్తు మరణించారు. మరికొంతమంది గాయపడ్డారని. ఇన్నాళ్లకు ఈ రహదారి మన ప్రభుత్వం లో అభివృద్ధి పరచటం మనకు గర్వకారణం అని కూటమి ప్రభుత్వం ముఖ్యంగా రహదారులపైనే ప్రత్యేక దృష్టి పెట్టిందని అందులో భాగంగానే ఈ రహదారి అభివృద్ధి చెందుతుందని మిగతా రహదారులు కూడా అతి త్వరలోనే పూర్తవుతాయని ఈ రహదారి పునః ప్రారంభించడం కూటమి విజయం తప్ప ఏ ఒక్క వ్యక్తి విజయం కాదు అని కోడూరు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మాజీ జడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం అవనిగడ్డ కోడూరు ప్రధాన రహదారి పై జరుగుతున్న పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో బండే శ్రీనివాసరావు గోగినేని సోమశేఖర రావు పిల్లి మల్లికార్జునరావు మందపాకల సాగునీటి సంఘం అధ్యక్షులు రవీంద్రబాబు, కొక్కిలిగడ్డ జాన్వెల్సన్, పూత బోయిన శ్రీనివాసరావు, గోలీ సాంబశివరావు, తోట సూర్య నరసింహారావు, రేపల్లె ప్రతాప్, కొప్పనాతి వెంకటేశ్వరరావు, యార్లగడ్డ రమణ, దావుమల్లి, ఉప్పాల పోతురాజు, తాత పోతురాజు,గాదె భాస్కర్ రావు, గుత్తి వరప్రసాద్, కాకిత ప్రసాద్, బండే వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున హాజరైనారు.



## పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పీటీసీ యాధవరెడ్డి సత్యనారాయణ

**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు గ్రామంలో( కీర్తిశేషులు,అన్నం శేఖర్) తల్లిఅన్నం సత్యవతిమ్మ మృతి చెందగా వారి కుంటబ సభ్యులును వైసీపీ జెడ్పీటీసీ సభ్యులు యాధవరెడ్డి వెంకట సత్యనారాయణ, వైసీపీ సీనియర్ నాయకులు కోటపద్మవతి వరప్రసాద్ లు వారి కుంటబసభ్యులు పరామర్శించి సంతాపం తెలిపారు. ఇటీవల పిట్టలంక గ్రామంలో ని టిడిపి నాయకులు బఢే పిచ్చియ్య (తండ్రి)రత్న ఆంజనేయులు మృతి చెందగా ఆదివారం వారి కుటుంబం సభ్యులు నుజెడ్పీటీసీ, సత్యనారాయణ, కోట పద్మావతి వర ప్రసాద్, వైసీపీ నాయకులు భావిశెట్టి పులివేంద్రరావు, మలిశెట్టి వెంకటేశ్వరరావు పరామర్శించి వారికి సంతాపం తెలిపారు. ఉల్లి పాలెం గ్రామంలో యడమ పాములేశ్వరావు(43) ను ఈరోజు తెల్లవారుజామున గుండెపోటు తో మృతి చెందారు. ఈవార్త తేలియటంతో మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనతరం వారి కుంటబసభ్యులు కు సంతాపం తెలిపారు

# విద్యను అందరికీ పంచుదాం...



### సేవా భారతి కోశాధికారి శుభశేఖర్

**విజయవాడ మేజర్ న్యూస్ :** సమాజంలోని అన్ని వర్గాలకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో జనసేవా సమితి, సేవా భారతి సంస్థలు సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాలలో పేద, బలహీనవర్గాల నాణ్యమైన విద్యను బోధించేందుకు గత ఎనిమిది దశాబ్దాలుగా చేస్తున్న కృషి అభినందనీయమని సేవా భారతి కోశాధికారి శుభశేఖర్ అన్నారు. ఎనికేపాడు లోని విజ్ఞాన విహార ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన బాలమేళా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని చిన్నారులకు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు భారతీయ విలువలతోకూడినటువంటి విద్యను అందించుటకు ఉచితంగా ఏర్పాటు చేసిన ట్యూషన్ కేంద్రాల ద్వారా వేలాదిమంది చిన్నారులు భారతీయ సాంస్కృతిక విలువలు, సనాతన సంప్రదాయాలు, కుటుంబ, సామాజిక అంశాలను సరళమైన విధానాల్లో నేర్పించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కేంద్రాల ద్వారా బాధ్యత కలిగిన లక్షలాదిమంది ఉత్తమ పౌరులు సమాజానికి లభిస్తారని పేర్కొన్నారు. సేవాభారతి ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కార్యదర్శి మాధురి మాట్లాడుతూ విద్యా విషయక అంశాలతో పాటు ఆయా ట్యూషన్ కేంద్రాలలో సమ్మిళిత పోషకాలతో కూడిన ఆహారాన్ని సైతం అందించేందుకు ఈ కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో అందించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. విజ్ఞాన విహార ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రిన్సిపాల్ జి. శైలజ మాట్లాడుతూ అత్యుత్తమ నైతిక విలువలు కలిగిన సమాజ నిర్మాణానికి సమాజంలో ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో 500 పైగా విద్యార్థులు, శిక్షకులు పాల్గొన్నారు. శ్రీ విజ్ఞాన విహార ఆంగ్ల మాధ్యమ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జి. రామాంజనేయులు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన శారీరక, సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి.



# బకాయిల చెల్లింపులకు మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలి

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షన్ సంఘాల ఐక్యవేదిక చైర్మన్ కేఆర్ సూర్యనారాయణ



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యాలయం విజయవాడ లో ఆదివారం ఐక్యవేదిక కార్యవర్గ సమావేశం జరిగింది. కార్యవర్గ సమావేశం ఉద్దేశించి ప్రసంగించిన చైర్మన్ గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వం దాదాపు 25000 కోట్ల రూపాయలు బకాయలు పడిందని ఈ చెల్లింపులకు బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు చేయలేదని రాబోయే మంత్రి వర్గ సమావేశంలో ఈ బకాయిలు చెల్లింపు పై తగు నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2023 జూలై నుండి అమలు కావాల్సిన 12వ వేతన సవరణ సంఘానికి ఇప్పటికీ ప్రభుత్వం ఎలాంటి కమిషన్ ఏర్పాటు చేయలేదని వెంటనే హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో కూడిన వేతన సవరణ కమిషన్ను ఏర్పాటు చేయాలని కోరారు.సమావేశంలో పలు డిమాండ్లపై ఐక్యవేదిక తీర్మానం చేసింది.ఉద్యోగులకు బకాయిలు సర్వీస్ సమస్యల లు - పరిష్కారం పై జూన్లో ఐక్యవేదిక తరపున పదివేల మందికి పైగా ఉద్యోగులతో విజయవాడలో సమావేశం ఏర్పాటు చేస్తామనిప్రతి ఉద్యోగి సర్వీస్ రిజిస్టర్ లో 2025 మార్చి 31 నాటికి గల బకాయిల వివరాలును నమోదు చేయాలని గతంలో ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యూనల్ ను పునరుద్ధరించాలి.ఆర్థికపరమైన చెల్లింపులకు చట్టబద్ధ వ్యవస్థ ఏర్పాటు చేయాలినిర్ణీత కాల పరిమితితో ఉద్యోగ సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలిమే ఒకటో తారీకు నుండి ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఉద్యోగుల సంఘం చేపట్టిన చైతన్య యాత్ర కార్యక్రమానికి ఐక్యవేదిక పూర్తి మద్దతు ఇస్తుందని సెప్టెంబర్ 1వ తేదీ ర్యాలీలో ఐక్య వేదిక సభ్యులందరూ పాల్గొనాలనిగత ప్రభుత్వం తీసుకొచ్చిన జిపిఎస్ చట్టాన్ని కొనసాగిస్తుందా రద్దు చేస్తుందో స్పష్టత ఇవ్వాలనిసిపిఎస్ ఉద్యోగులపై ఉన్న కేసులను ఉపసంహరించుకోవాలని ఈ సమావేశంలో తీర్మానం చేయటం జరిగింది అన్నారు.ఈ సమావేశంలో ఐక్యవేదిక కో చైర్మన్ కరణం హరికృష్ణ సెక్రటరీ జనరల్ బాజీ పఠాన్, పెన్షన సంఘాల అధ్యక్షులు రామచంద్ర రావు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ వీఆర్వో అసోసియేషన్ అధ్యక్షుడు భూపతిరాజు ఐక్యవేదిక వైస్ చైర్మన్ కేదారేశ్వర రావు రవీంద్రబాబు డిప్యూటీ సెక్రటరీ జనరల్ నరసింహారావు ఆర్గనైజింగ్ సెక్రటరీ మాగంటి శ్రీనివాసరావు ఐక్యవేదిక సభ్య సంఘాల రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చుల నిమిత్తం గద్దె క్రాంతి ఆర్థిక సహాయం



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్:** ఆదివారం ఉదయం 8వ డివిజన్ రఘురామ్ వీధిలో టీడీపీ బూత్ కన్వీనర్ మస్తాన్ గిరి బాబుకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని గద్దె క్రాంతి కుమార్ వారి ఇంటికి వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి మా ట్లాడుతూ మస్తాన్ గిరిబాబు టీడీపీ బూత్ కన్వీనర్ గా పనిచేశారని, ఆయ నకు రెండు కిడ్నీలు దెబ్బతిన్నాయని ఈ విషయాన్ని తాము ఎమ్మెల్యే గద్దె రామమోహన్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందిన్నారు. వెంటనే స్పందించిన గద్దె రామమోహన్ ఆయన కుమారుడు గద్దె క్రాంతి కుమార్ ని గిరిబాబు ఇంటికి పంపి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకి పరామర్శించి రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందించారన్నారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా గద్దె రామమోహన్ కుటుంబం అన్ని వేళలా అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లెల రామకృష్ణ, కొత్తపల్లి రమేష్, గద్దె రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కుబడులు, పాలపొంగళ్ళ సమర్పణ

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఏప్రియల్ 13 ఆదివారం సంధర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 20,000 పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మ వారికి పాలపొంగళ్ళు సమర్పించి, మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీ అమ్మ వారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ, వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారు. అదే విధంగా శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో భక్తులకు మజ్జిగ పంపిణి చేయటమైనది. అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఒక ప్రకటనలో తెలియజేసినారు.



18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999

